

న్యాయం గెలుస్తుంది అన్న మాట నిజమే...
కానీ, గెలిచేది అంతా న్యాయం కాదు...
- శ్రీరంగం శ్రీనివాసరావు

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 23 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 13-12-2020 ) | పేజీలు : 6


/ janaswaramNEWS / 9642067900


# రైతన్న కోసం రాష్ట్రమంతా జనసేన శాంతియుత దీక్ష

**నష్టపోయిన రైతాంగానికి అండగా ఉండేందుకు నిరసన దీక్ష**

**ఈ దీక్షతోనే " జై కిసాన్ " కార్యక్రమానికి శ్రీకారం**

**రైతన్నకు తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించాలి**



న్యూస్ ( జనస్వరం ) : జన సేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు నివర్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు కనీసం రూ.35 వేలు రిహారం ఇస్తేనే కాస్త ఊపిరి తీసుకొంటారని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు చెప్పారు. నేలకు వాలిపోయిన వరి పనలు తీసుకోవడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందిపడుతున్నారు అన్నారు. నివర్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొనేందుకు నష్ట పరిహారంగా రూ.35 వేలు, తక్షణ సాయంగా రూ.10 వేలు ఇవ్వాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్, చేస్తూ 48 గంటలు సమయం ఇచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ... రైతులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలకు పిలుపు నిచ్చారు. శ్రీ పవన్ కల్యాణ్ గారు హైదరాబాద్ లోని తన నివాసంలో ఉదయం పది గంటలకు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్గారు మాట్లాడుతూ నివర్ తుపాన్ వల్ల దాదాపు 17 లక్షల పైచిలుకు ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఊహించని నష్టం జరిగింది. నాలుగు రోజులపాటు నాలుగు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి రైతు ఆవేదనతో ఉన్నారు. 'ఇప్పటికే కరోనా వల్ల ఆర్థికంగా చితికిపోయాం. ఈ ఏడాది వరుసగా మూడు ప్రకృతి విపత్తులు సంభవించడంతో చేతికొచ్చే దశలో పంటలు నీటిపాలయ్యాయి' అని చెప్పారు. ఎకరా పంట పెట్టుబడి రూ. 50 వేలు వరకు అవుతుంది. కనీసం నష్ట పరిహారంగా రూ. 35 వేలు ఇస్తే ఊపిరిపీల్చుకోగలమని రైతులు తెలిపారు. అందుకే జనసేన పార్టీ తరపున పంట నష్టపోయిన ప్రతి రైతుకు రూ.35 వేలు ఇవ్వాలని, తక్షణ సాయంగా రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాం ఇప్పటి వరకు నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాలిపోయిన వరి పనలు తీయడానికి కూడా డబ్బులు లేక నిరాశ, నిస్పృహలతో చనిపోయారు కుటుంబ సభ్యులు అనాథలుగా మిగిలిపోయారు. అందుకే తక్షణ సాయం కోరాం. మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అవసరం లేదని పదేపదే చెప్పారు. మేనిఫెస్టోలో కూడా పెట్టారు. అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషేధం చేస్తామన్నారు. నిషేధం మాట పక్కనపెడితే అమ్మకాలను మాత్రం ప్రోత్సహిస్తున్నారు. సుమారు రూ.16,500 కోట్లు ఆదాయం మద్యం అమ్మకాల ద్వారా వస్తోంది. మద్యం మీద ఆదాయం అవసరం లేదని చెప్పిన మీరు... మద్యం ద్వారా వచ్చిన ఆ వేల కోట్ల ఆదాయాన్ని పంట నష్టపోయిన రైతులకు( వివరాలు 3 లో )

## మడ అడవులపై జనసేన విశ్లేషణ, పోరాటం : బొలిశెట్టి సత్య నారాయణ, పోలసపల్లి సరోజ




కాకినాడ ( జనస్వరం ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో పేదలందరికీ ఇళ్ళు అనే పథకంలో భాగంగా విలువైన భూములు గల కాకినాడ పట్టణంలోని 50 వార్డులకు చెందిన 24,388 మంది లబ్ధిదారులను ఎంపికచేసి, వారికి నగరంలో పూర్తి స్థాయిలో భూమి లభించక పోయే సరికి, కాకినాడ పోర్టు అభివృద్ధి కోసం కేటాయించిన భూములు 1978/79 నుంచి అభివృద్ధి చేయలేదు అనే ఉద్దేశంతో, సర్వే నంబరు.376 పార్టు, 375/1, 1985/పార్టు మరియు 2004/పార్టులో ఉన్న 100 ఎకరాల పైన మడ అడవులు ఉన్న భూమిని కలెక్టరు గారు ప్రజా ప్రయోజనాల నిమిత్తం తీసుకుని పేదలకు ఇళ్ళు పథకం అమలు కింద జత చేసి, మడ అడవులను నరికివేసి, అక్కడ నేలను పూర్తిగా మట్టి పోసి చదును చేయటం జరిగింది. అందునా కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో ( వివరాలు 4 లో )

## రాష్ట్రంలో స్త్రీ కి తగిన రక్షణ లేదు : జనసేన నాయకుడు వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్



విశాఖపట్నం ( జనస్వరం ) : పెందుర్తి నియోజకవర్గం 4 నెలల క్రితం అపర్ణ ను భర్త వేధింపులకు గురి చేసి యాసిడ్ ద్రావణాన్ని బలవంతంగా త్రాగించి చావు బతుకుల మధ్య ఉన్న అపర్ణ గారు 2 రోజుల క్రితం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని పాపను ఆదుకొని న్యాయం చేయమని మీడియా ద్వారా కోరారు. విశాఖపట్నం జిల్లా, పెందుర్తి, ఎస్ కోట నియోజకవర్గ జనసైనికులు మరియు బిజెపి నాయకులు స్పందించి వెంటనే సందర్శించి 35 వేలు నగదు ఇవ్వడంతోపాటు, NRI హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే వైద్యం అందేలాగా చొరవ తీసుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ 88 వార్డు నాయకులు శ్రీ వబ్బిన జనార్ధన్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారాయి ముఖ్యమంత్రులు మారారు ఆడపడుచులపై దాడులు మాత్రం తగ్గడం లేదు, దిశ చట్టాన్ని తీసుకొచ్చారు కానీ ఆ చట్టాలుకు భయపడే సమాజాన్ని తయారు చేయలేక పోతున్నారు. ఈ యొక్క పాలక నాయకులు, అపర్ణ పై జరిగిన దాడులు ప్రదేశం పెందుర్తి నియోజకవర్గం లో ఉంది, బాధితురాలు అమ్మ గారి ఇల్లు ఎస్. కోట నియోజకవర్గం లో ఉంది. ఆధార్ కార్డులు భీమిలి నియోజకవర్గంలో ఉంది అని పెందుర్తి నియోజకవర్గ MLA అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారు మా ప్రభుత్వం చాలా చేసింది, ఎవరైనా ప్రైవేట్వ్యక్తులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం ప్రయత్నిస్తాము అని కుంటి సాకులు చెప్పడం మానేసి, చిత్తశుద్ధితో విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మంత్రుల ముత్తంశెట్టి ( వివరాలు 3లో )

## సమస్య కోసం పోరాటం చేసి విజయం సాధించిన జనసేన నాయకులు సుందరపు విజయ్ కుమార్



విశాఖపట్నం (జనస్వరం ) : రహదారులకు మరమ్మత్తులు చేయాలనే డిమాండ్ తో ప్రత్యేక ఆర్థిక మండలి ( సెజ్ ) కేంద్రంలో జనసేన ఉత్తరాంధ్ర జిల్లా కన్వీనర్ సుందరపు విజయ్ కుమార్ చేపట్టిన దీక్ష శుక్రవారం విరమించారు. గురువారం ఉదయం ఆయన అచ్యుతాపురం కూడలిలో మెరుపు ఆందోళనకు దిగారు. పనులు ప్రారంభించే వరకూ కదిలేది లేదంటూ రాత్రంతా కూడలిలోనే కూర్చుండిపోయి ఆందోళన కొనసాగించారు. శుక్రవారం సాయంత్రం ఆర్ అండ్ బీ ఎస్సై కేశవరావు, ఎలమంచిలి డీఈ విద్యాసాగర్ అచ్యుతపురానికి వచ్చి ఆయనతో చర్చించారు. ముందుగా అచ్యుతాపురం - రామన్నపాలెం రోడ్డులో మరమ్మత్తులు చేపట్టడానికి జేసిబిని రప్పించిన అధికారులు పనులు లాంఛనంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. సెజ్ కంపెనీలు, పోలీసులు, ఏపీఐఐసీ అధికారులతో సోమవారం ఏర్పాటు చేసి మిగిలిన ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కార్యచరణ రూపొందిస్తామని అధికారులు ప్రకటించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు అగ్గాల హనుమంతరావు సంఘీభావంగా దీక్ష కొనసాగించారు. ఏపీఐఐసీ ఛైర్ పర్సన్ రోజా పవన్ కళ్యాణ్, చంద్రబాబులను విమర్శించడం మాని వేలాదిమంది ఉద్యోగులు తిరిగే రోడ్లు బాగు చేయడంపై దృష్టి పెట్టాలని కోరారు. అంతకముందు జనసేన నాయకులు కోన తాతారావు గారు దీక్ష చేస్తున్న సుందరపు విజయ్ కుమార్ గారిని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం సమస్య వచ్చినా ముందుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

సంపాదకీయం


# మందుల ఆహారం – ఆరోగ్యం ప్రశ్నార్థకం

ప్రాణాంతక పురుగులమందు అవశేషాలను మనం నిత్యం తినేపండ్లు, కూరగాయలు మరియు అన్నం రూపంలో తీసుకుంటూ ఆరోగ్యాన్ని కొద్ది కొద్దిగా పాడుచేసుకుంటూ శరీరాన్ని రోగ భూయిష్టం చేసుకుంటున్నాము. ఈ రసాయనాల పెనుభూతం అభాగ్య జనావళిని కర్కశ మృత్యు పాశాలతో నీడలా వెన్నాడుతూనే ఉంది. గత ఏడు సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం డిసెంబరు 5 తేదీన 'ప్రపంచ నేల దినోత్సవం'గా గుర్తించి మృత్తికా జీవ వైవిధ్య పరిరక్షణకు ఐక్యరాజ్య సమితి ఎంతగా మొత్తుకొంటున్నా ప్రభుత్వాల మూర్ఖ వైఖరి పెను ఆరోగ్య సంక్షోభాలకు దారితీస్తుంది.

తాజాగా ఏలూరులో వందలమంది అమాయకుల్ని ఆసుపత్రి పాల్జేసిన అస్వస్థత మూలాలు వారు తీసుకొన్న ఆహారం మరియు నీటిలోనేఉన్నాయని, బాధితులరక్తంలోఅధికంగా కనిపిస్తున్న సీసం, నికెల్, పాదరసాలకు సేద్య రసాయనాలే కారణమనీ ఇటీవల పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు. బియ్యం, పండ్లు కూరగాయల్లో నిక్షిప్తం అవుతున్న రసాయన పురుగుమందుల అవశేషాలు జనారోగ్యాన్ని కబళిస్తున్న దురవస్థకు మించిన మహా విషాదం లేదు. నిత్యం రసాయన ఆహారాన్ని విష రూపంలో తీసుకుంటున్నా మనమే, మన జీవన శైలిని ప్రశ్నార్థకం చేసుకుంటున్నాము. నేల సారాన్ని పురుగుల మందులతో నింపి, ఎక్కువ దిగుబడి కోసం ఇష్టానుసారం వెదజల్లడం వలన భూమి తన సహజ లక్షణాన్ని కోల్పోయి, విష రసాయన మందులతో నిండిపోవడం ద్వారా పండ్లు కూరగాయలు మరియు ధాన్యమే కాదు నీరు కూడా విపరీత కలుషితం అవుతుంది.

ఈమధ్యనే మరోసారి తెరపైకి వచ్చిన దీవిస్ పరిశ్రమ అంశం కూడా ఇలాంటిదే. తొండంగి మండలం దానవాయిపేట పంచాయితీ పరిధిలోని కొత్తపాకాల సమీపంలో దీవిస్ పరిశ్రమ ఏర్పాటుకు నాడు 2016 సంవత్సరంలో నవంబర్ 21 తేదీన రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో ఓదార్పు యాత్రలో భాగంగా అక్కడకు వెళ్లిన అప్పటి ప్రతిపక్షనేత శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో, దీవిస్ పరిశ్రమ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించి చెప్తూ "మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే, దీవిస్ పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు". ఆనాడు చేసిన హామీ, నేటికీ హామీలాగే ప్రజల్లో నిలిచిపోయింది కానీ, దానిని ఏర్పాటు చేసే కార్యక్రమం అయితే జరగలేదు. ఇందులో కొసమెరుపు ఏంటంటే, ఆనాడు బహిరంగ సభలో, వందలాది ప్రజల మధ్యన మాటిచ్చిన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వమే నేడు దీవీస్ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించింది. దీనికి తోడు స్వయానా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారే ప్రారంభం చేస్తారని కూడా వెలుగులోకి వచ్చింది. దీనిని జగన్మోహన్ రెడ్డి గారు ప్రారంభించక పోయినప్పటికీ, ఏర్పాటుకు మాత్రంఎటువంటిఅడ్డంకులులేకుండాజాగ్రత్తలు తీసుకోవడం ప్రజలను ఆశ్చర్యపరుస్తోంది

ఇదిలా ఉండగా, మాటిచ్చి తప్పిన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారి నిర్ణయాన్ని అడ్డుకునేందుకు స్వచ్ఛందంగా ప్రజలు రోడ్డు మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేయడానికి ప్రయత్నించగా ప్రభుత్వం 144 సెక్షన్ అమలు చేసి ప్రజలు నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు మద్దతుగా జనసేన శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు మద్దతు ఇచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం అన్ని విధాలా ప్రజలను ఏమార్చి దీవిస్ పరిశ్రమ ఏర్పాటును స్వాగతించింది. దీనిని బట్టి ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తేటతెల్లం అవుతుంది. ప్రజలను అధికార బలం ఉపయోగించిఎక్కువకాలంనిలువరించలేముఅని జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం తెలుసుకోవాలి.



వీటన్నింటికీ తోడుగా మనకు మనమే పరిశ్రమలు, ఫ్యాక్టరీలు పెట్టుకొని ఉద్యోగాలు కల్పిస్తూ, అభివృద్ధి చెందుతున్నాం అని భ్రమించి నివాస పట్టణ పల్లె ప్రాంతాలకు దగ్గరగా, నది చెరువుల పరివాహక ప్రాంతాల్లో వాటిని స్థాపించుకొని, ఆ చుట్టు భూగర్భ జలాలను తీవ్రంగా కలుషితం చేసి, ఆ పరిశ్రమల ఫ్యాక్టరీల నుంచి విడులయ్యే వ్యర్థాలు నేరుగా నదుల్లోకి యథేచ్ఛగా వదిలేసి, నదులను కాపాడుకోవాల్సిన నియమాలకు తిలోదకాలిచ్చి మన ఆరోగ్యాన్ని మనమే ప్రశ్నార్థకం చేసుకుంటున్నాము.

పండ్లు కూరగాయల సాగులో అధిక మోతాదులో పురుగుమందుల వినియోగం ఒకరకంగా వినియోగదారుల్ని హత్య చేయడమేనని మొన్న అక్టోబరులో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఈసడించారు. కూరగాయల్లో రసాయన అవశేషాల మోతాదు పరీక్షా వివరాల్ని వెల్లడించవద్దని కేంద్ర వ్యవసాయ శాఖ ఇచ్చిన ఆదేశాలు నిశ్చేష్టపరుస్తున్నాయి. మొత్తం 27 రకాల విష రసాయనాలను దేశీయంగా నిషేధిస్తూ మొన్న మే నెలలో పురుగుమందుల చట్టసవరణ ముసాయిదా వెలువరించి కేంద్రం వెనక్కి తగ్గడంలో - పురుగుమందు తయారీదారుల ఒత్తిళ్లే గట్టిగా పని చేశాయి. రిజిస్ట్రేషన్ కమిటీ ఆమోదించిన విధంగా పరిమితులకు లోబడి పురుగు మందుల్ని వినియోగిస్తే వాటితో ఎలాంటి ప్రమాదం లేదని జాతీయ హరిత ట్రైబ్యునల్‌కు వ్యవసాయ మంత్రిత్వ శాఖ నివేదించింది. భూసారంపైనా, జనారోగ్యంపైనా దుష్ప్రభావాల్ని నివారించే కార్యాచరణ కోసం మొన్న జూన్‌లో హరిత ట్రైబ్యునల్ ఆదేశించినా, కదులూ మెదులూ లేకపోవడమే - పెను సంక్షోభానికి కారణమవుతోంది!

కొంతకాలం ముందు హైదరాబాద్ నందు లభించే అన్ని రకాల కూరగాయలు మరియు పండ్లు విషపూరితమైన రసాయనాలతో కలిసున్నాయని, సాక్షాత్తు కోర్టు దీనిని తీవ్రంగా ఖండించి సుమోటోగా స్వీకరించింది. దీనిని బట్టి తెలుస్తుంది సమస్య ఏ మేరకు చేయి దాటిపోయిందో. దీనిని కోర్టు ఉటంకిస్తూ "ప్రమాదాలు సైతం ఒక్కరోజులోనే చంపేస్తాయి కానీ ఇటువంటి విష రసాయనాలు శరీరంలోకి ప్రవేశించిన మొదటి నుండి అంతుబట్టని రోగాలతో శరీరాన్ని విచ్ఛిన్నం చేసి, జీవితాన్ని దుర్భరం చేస్తుంది" అని భావించి, అలాంటి రసాయన వాడకలు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆదేశించింది. దాని కారణంగా కొన్ని రోజులు "కృత్రిమ పద్ధతుల్లో సాగుబడి చేసిన కూరగాయలు, పండిన పండ్లు" అని బోర్డులు సైతం అక్కడక్కడ దర్శనమిచ్చాయి. కానీ ఇది ఆరంభ ఆర్భాటమే కానీ శాశ్వత పరిష్కారం వైపు చర్యలు తీసుకున్నట్లు కనిపించలేదన్నట్లు తెలుస్తుంది.

ఒక సర్వే ప్రకారం, చాలామంది ఆహారం తీసుకునే జీవనశైలి అలవాట్లు వేరు వేరుగా ఉన్నాయి. ఇలాంటి సమయానుభావం లేని జీవన ఆహారపు అలవాట్లు వలన ఆరోగ్యం దెబ్బతింటుంటే, మరో వైపు తీసుకున్న ఆ కొద్ది ఆహారం కూడా రసాయనాల రూపంలో విషతుల్యం అవడం వలన, శరీరాలు విషపూరిత రసాయనాలకు కేంద్రంగా తయారయ్యాయి. ప్రస్తుతం మనిషి సగటు బతికే కాలం గరిష్టంగా 65 సంవత్సరాల నుండి 80 సంవత్సరాలు ఉంది. అది కూడా వివిధ రోగాలతో కూడిన శరీరంతో. ఇలాంటి రసాయనాలతో కూడిన ఆహారంతో ఇదిలాగే కొనసాగితే... రానున్న మరికొన్ని సంవత్సరాలలోనే సగటు మనిషి ఆయుర్దాయం తగ్గడమే కాకుండా బతికేందుకు పోరాటం చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.

ఇప్పటికీ పలుమార్లు వార్తల్లోనో, పేపర్లోనో తరచూ చూస్తుంటాం, "వివిధ అనారోగ్యాలతో సంబంధించిన వార్తలు, అవయవాలు ఎదగని చిన్నారులు అంటూ, రుతుక్రమం సరిగా రాని మహిళలు అంటూ, అంతుచిక్కని వ్యాధి అంటూ, వంకర టింకర రూపులతో కలిగిన శరీర అవయవాలు గల దేహంతో..." ఇలా నిత్యం ఎన్నో వార్తలు వింటుంటాం, చూస్తుంటాం. దీనికి ఆహారపు అలవాట్లలో మనం అవలంబించే జీవనశైలి ఒక కారణమైతే, మనం ఆహారం ద్వారా తీసుకునే విషతుల్యమైన రసాయనాలు మరొక ముఖ్య కారణం.

ఆస్పత్రుల సంఖ్య పెరిగితే ఆరోగ్యంగా ఉన్నట్లు కాదు అని ప్రజలు ప్రభుత్వాలు గ్రహించాలి. ఆస్పత్రుల సంఖ్య పెరిగే కొలది, రోగులు ఎక్కువవుతున్నారని, అలా రోగులు ఎక్కువ కావడానికి మనకు మనమే చేసుకుంటున్న ద్రోహాన్ని గ్రహించి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇప్పటికే వాతావరణంలో ఏర్పడిన అనేకానేక మార్పుల కారణంగా శాస్త్రవేత్తలకు సైతం అంతుపట్టని వ్యాధులు ప్రబలి వేల, లక్షల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంకొన్ని లక్షల్లో ప్రజలు వివిధ అనారోగ్యలతో జీవిత కాలపు శిక్షను అనుభవిస్తున్నారు. వాటికి తోడు మనకు మనము రసాయనాల ద్వారా పండించే పంటలు కూరగాయలు పండ్లు లాంటివి తగ్గించి కృత్రిమ పద్ధతుల్లో సాగుబడి చేసిన కూరగాయలు పండ్లు వైపు దృష్టి సారించాలి. ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించే పరిశ్రమలు, ఫ్యాక్టరీలను అదుపులో ఉంచి, అతిక్రమించే వాటిపైన కఠిన చర్యలు తీసుకునేలా మార్గదర్శకాలు పొందుపరచాలి. అప్పుడే కొంతలో కొంతైనా నాణ్యమైన ఆహారాన్ని పొందగలం. యుద్ధప్రాతిపదికన దీనిపై తక్షణమే చర్యలు తీసుకునేలా ప్రభుత్వాలు కదిలి, నియమాలు పాటించని పరిశ్రమలు ఫ్యాక్టరీలు మీద కొరడా ఝుళిపిస్తే కానీ వీళ్లకు కనువిప్పు కలిగేలా లేదు.

మనుషులకు జంతువులకు ప్రమాదకరం కాని విధంగా పురుగుమందుల్ని నియంత్రించడానికి రెగ్యులేటరీ యంత్రాంగాలున్నా అడుగడుగునా పొడగడుతున్న వాటి వైఫల్యం- భూసారాన్ని, మనుషులఆరోగ్యాల్నిఒక్కతీరుగాకుంగదీస్తోంది. ఇతర దేశాల్లో నిషేధించినప్పటికీ ఇండియాలో నిక్షేపంగా వినియోగిస్తున్న పురుగుమందులు 2001లో 33 ఉండగా, 2011నాటికి వాటి సంఖ్య 67కు చేరింది! డాక్టర్ అనూప్ వర్మ కమిటీ సూచనల మేరకు 27 రకాల పురుగుమందులపై నిషేధానికి సంకల్పించి కూడా కేంద్రం వెనక్కి తగ్గడంలో ప్రత్యామ్నాయాల దిగుమతులకు రైతులు భారీగా వెచ్చించాల్సి వస్తుందని, దాదాపు రూ. 12వేల కోట్ల మార్కెట్‌ను చైనాకు కోల్పోవాల్సి వస్తుందంటూ ఉత్పత్తిదారులు చేసినహెచ్చరికలూ పనిచేశాయి. 1968నాటి పురుగుమందుల చట్టం సురక్షిత సేద్య సంస్కృతిని పెంచడానికి ఏమాత్రం దోహదపడలేదు. రైతు శ్రేయమే లక్ష్యమంటూ వారికి ఏమాత్రం మింగుడుపడని సేద్య సంస్కరణల గరళాన్ని గట్టిగా సమర్థిస్తున్న కేంద్ర ప్రభుత్వం - రైతులు సహా యావత్ జాతి ఆరోగ్యంతో ముడివడిన పురుగుమందుల అవశేషాల నివారణపై యుద్ధప్రాతిపదికన ఎందుకు కదలడం లేదు? సమగ్ర సస్య రక్షణ పద్ధతులు, జీవ రసాయనాలు, తక్కువ గాఢతగల పురుగుమందులు వంటి ప్రత్యామ్నాయాలకు మళ్ళేలా సేద్య విప్లవాన్ని సాకారం చేస్తే తప్ప, జనారోగ్యానికి రక్షణ దక్కదు.

ప్రస్తుత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే ఇలాంటి(దివిస్) వాటి మీద కఠిన చర్యలు తీసుకొని ప్రజలను, భూగర్భ జలాలను కాపాడి తద్వారా వ్యాపించే రోగాలను అరికట్టి శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నం చేయాలి. అప్పుడే కొంతలో కొంతైనా ప్రజల జీవనం ఆరోగ్య పరంగా మెరుగుపడుతుంది.

By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_India

రాష్ట్ర వ్యాప్తంగా జనసేన రైతు దీక్ష

( మొదటి పేజీ తరువాయి )

కేటాయించాలని కోరుతున్నాం. అలా చేస్తే ఎకరాకు రూ. 35 వేలు నష్టపరిహారం ఇవ్వడం ఇబ్బంది కాదు. చావు బతుకుల్లో ఉన్న రైతాంగానికి ఊపిరి పీల్చుకునే పరిస్థితులు రావాలన్నా, రైతు ఆత్మహత్యలు ఆగాలన్నా తక్షణమే రూ. 10 వేలు ఇవ్వాలి. రైతులకు గిట్టుబాటు ధర కాదు లాభసాటి ధర రావాలన్నదే జనసేన ప్రయత్నం. దాని కోసమే జైకిసాన్ అనే కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ సంఘాలతో చర్చించి పాలసీని రూపొందిస్తాం. దీనిని ఒక ప్రాధాన్య కార్యక్రమంగా ముందుకు తీసుకెళ్లబోతున్నాం. ఈ దీక్షతో జైకిసాన్ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. పంట నష్టపోయిన రైతుకు ప్రభుత్వాలు ఎంతో కొంత నష్టపరిహారం అందిస్తున్నాయి. కౌలు రైతులను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు భూ యజమాని నష్టపోకుండా కౌలు రైతులను ఎలా ఆదుకోవాలన్న దానిపై ప్రభుత్వం లోతుగా ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించాలి రైతు కన్నీరు పెడితే రాష్ట్రం సుభిక్షంగా ఉండదు. ప్రతి జనసైనికుడు, నాయకుల్పుప్రజలు అన్నం పెట్టే అన్నదాతకు మద్దతు ప్రకటించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

## వెంకటగిరి, గూడూరు రహదారి గురించి కలెక్టర్ గారికి వినతి ఇచ్చిన జనసేన నాయకులు గునుకుల కిషోర్



నెల్లూరు ( జనస్వరం ) : నివార్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు పర్యటించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి స్థానికులు వెంకటగిరి నుండి గూడూరు రహదారి అధ్వానంగా ఉండటం గురించి స్థానికులు వివరించగా, నెల్లూరు పార్లమెంటరీ ఇన్చార్జ్ మనుక్రాంత్ గారిని స్థానిక నాయకులతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసినదిగా తెలిపారు. ఈ రోడ్డంతా గుంతల మయం అద్వానంగా మారిందని.. రోజుకు ఐదారు యాక్సిడెంట్లు అవుతున్నాయని అని ఒక సంవత్సర కాలంగా దాదాపు 5 మంది మృత్యువాత పడ్డారని...పవన్ కళ్యాణ్ గారికి స్థానికుల తెలిపిన వైనంను మనుక్రాంత్ గారి సూచనల మేరకు జనసేన నాయకులు గునుకుల కిషోర్ మరియూ గూడూరు జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్ కలెక్టర్ గారికి పరిస్థితిని ఫోటోలతో సహా వివరించడం జరిగింది. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని వీలైనంత తొందరగా సిమెంటు రోడ్డు వేయిస్తున్నామని హామీ ఇచ్చారు ప్రతి సమస్య పై స్పందించి తగు చర్యలు తీసుకుంటున్న కలెక్టర్ గారికి జనసేన పార్టీ తరపున అభినందనలు తెలిపారు..

## పలాస నియోజకవర్గం జనసేన నాయకురాలు పండా సుజాత యాదవ్ గారి ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ సమ్మేళనం



పలాస ( జనస్వరం ) : పలాస నియోజకవర్గం జనసేన నాయకురాలు మరియు ఆంధ్రప్రదేశ్ జనసేన అధికార ప్రతినిధి పండా సుజాత యాదవ్ గారి ఆధ్వర్యంలో మందస మండలం హరిపురం గ్రామంలో పలాస నియోజకవర్గం జనసైనికులు కలిసి పార్టీ బలోపేతం కోసం చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు పండా సుజాత యాదవ్ గారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హరిపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సుజాత యాదవ్ గారు మాట్లాడుతూ జనసేన పలాస నియోజకవర్గం లో కొత్తతరం నాయకులును తయారు చేస్తుందని, జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుండి MPTC అభ్యర్థిని, ప్రెసిడెంట్ అభ్యర్థిని నిలబెడతాం అని, పలాస నియోజకవర్గంలో ఏ జనసైనికుడికి కష్టం వచ్చిన వారికీ సపోర్టివ్ గా ఉంటామని మరియు పలాస నియోజకవర్గంలో జనసేన అభివృద్ధి కి జనసైనికులు అందరూ కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన MPTC అభ్యర్థులు, ప్రెసిడెంట్ అభ్యర్థులు జనసేన నాయకులు, పలాస మండలం, వజ్రపుకొత్తూరు మండలం, మందస మండలం జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## వైసీపీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ గారు విమర్శలను ఖండించిన జనసేన నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్



రామచంద్రాపురం ( జనస్వరం ) : జనసేన పార్టీ అధి నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిపై చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాల కృష్ణ గారు సోషల్ మీడియా పై చేసిన విమర్శలను రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు తీవ్రంగా ఖండించడం జరిగింది. మా అధినాయకులు పవన్ కళ్యాణ్ గారి మీద విమర్శించే అర్హత గాని ప్రజల పై ఆయనకున్న బాధ్యత ఆయన చేస్తున్న కార్యక్రమాల మీద గాని మాట్లాడే అర్హత వైఎస్ఆర్సిపి పార్టీ లో ఏ ఒక్క నాయకుడికి అవకాశం, అర్హతలు లేవని తెలియజేశారు. రైతుల సమస్యల మీద రైతుల కన్నీళ్లు తుడవడానికి మా పవన్ కళ్యాణ్ గారు కోరినట్లు గా ప్రతీసారి అన్నివిదాలుగా మడం తిప్పే మీ నాయకుడు జగన్ చేత చేయించి అప్పుడు మీరు సూటిగా మాట్లాడాలని, వచ్చిన నష్టం మీద దృష్టి పెట్టమని రైతులను ప్రజలను తప్పుదోవ పట్టించోద్దని, ఒక తప్పుడు అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ఒక మంచి మార్గంలో గెలుపు కోసం ఎదురుచూస్తున్న జనసేన నాయకులకు ఓటమి లెక్కలోనికి రాదని మీరు ఎలక్షన్ టైం లో గంగవరం మండలంలో నీటి సమస్యను తీరుస్తామని మీరు ఇచ్చిన హామీని మరొక్కసారి జ్ఞాపకం చేస్తూ ఈరోజు ఉన్న రోడ్డు మాదిరిగానే ఈ ప్రభుత్వం పనితీరు అస్తవ్యస్తంగా ఉందని తీవ్రంగా విమర్శించారు మీరు అనవసరమైన విమర్శలకు వెళ్లకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ గారికి తెలియజేయడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసైనికుడి కుటుంబానికి భరోసా ఇచ్చి, ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు



దెందులూరు ( జనస్వరం ) : దెందులూరు నియోజక వర్గం పెదపాడు మండలం ఏపూరు గ్రామానికి చెందిన జన సేన పార్టీ క్రియాశీలక కార్యకర్త చింత్రాల రాజేశ్ (రాజా) కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలుసుకొని జనసేన పార్టీ నాయకులు పల్నాటి సాగర్, కోటగిరి వెంకట సుధాకర్, కొఠారు ఆదిశేషు, వీర మహిళ మెంటే సౌజన్య మరియు ఎపూరు విలేజ్ కోఆర్డినేటర్ గేదెల నరేంద్ర రాజా కుటుంబాన్ని పరామర్శించి రాజా కు ఘన నివాళులు అర్పించారు. వారికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాజా కుటుంబానికి ఏ అవసరం వచ్చినా జన సేన పార్టీ అండగా నిలబడి ఉంటుందని తెలియ చేశారు. ఇటువంటి సంఘటనలు జరిగి చాలా మంది జన సైనికులు చనిపోతున్నారని, వారు డ్రైవింగ్ చేసేటప్పుడు తాగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఇటువంటి సంఘటనలు చూసి చలించి పోయి జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రతి జన సైనికుడుకి ఇన్సూరెన్స్ సదుపాయం ఉండాలి అని క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి వారికి ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు వచ్చేలా పైలట్ క్రింద ఐదు నియోజక వర్గంలో పూర్తి చేశారని, ఇంకో 32 నియోజక వర్గంలో మొదలు పెట్టారని, త్వరలో దెందులూరు నియోజకవర్గం కూడా ఈ క్రియాశీల సభ్యత నమోదు కార్యక్రమం చేపడతారని తెలియ చేశారు. విలేజ్ కో ఆర్డినేటర్స్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో స్త్రీ కి తగిన రక్షణ లేదు

( మొదటి పేజీ తరువాయి )

శ్రీనివాసరావు గారు, సాయి రెడ్డి గారు దృష్టికి తీసుకుని వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోమని డిమాండ్ చేయడంతో చేశారు. మెరుగైన వైద్యం అందించాల్సిన అపర్ణ చాలా రోజుల నుంచి ఇంటి వద్దే ఉండడంవల్ల ఆరోగ్యం క్షీణిస్తుంది కావున వెంటనే వైద్యం కోసం మంచి హాస్పిటల్ తీసుకుని వెళ్లి చికిత్స అందించవలసిందిగా చేతులెత్తి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మోటూరి సన్యాసినాయుడు గారు, శంకర్రావు గారు, మధుగారు, వబ్బిన సత్తిబాబు, శ్రీను, పార్వతి గారు, తనకాల శ్రీనివాస్, కనకరాజు, శివాజీ, బిజెపి నాయకులు గొర్ల రామ్ నాయుడు గారు, వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## రైతులకు పంట నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి : ఆళ్ళగడ్డ జనసేన పార్టీ



ఆళ్లగడ్డ ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు తుఫాను బాధిత రైతులకు ఎకరానికి 35 వేల రూపాయల పంట నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలి. అలాగే తక్షణ సాయంగా 10 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేయుటకు అనుమతి కోసం వెళ్ళిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య గారిని అరెస్ట్ చేసినందుకు నిరసనగా జనసైనికులు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. నిరసన చేస్తున్న జనసైనికులను కూడా అరెస్ట్ చేసి పోలీసులు ఆళ్లగడ్డ పోలీసు స్టేషన్ కి తరలించారు. మైలేరి మల్లయ్య మాట్లాడుతూ రైతుల కోసం చేస్తున్న దీక్షను ప్రభుత్వం ఒత్తిడి వల్ల పోలీసులతో దీక్ష చేయకుండా ఆపడం సిగ్గుచేటు అని దీక్షను అయితే ఆపగలిగారు. కానీ రైతులకు నష్ట పరిహారం ఇప్పించే బాధ్యత స్థానిక ప్రజా ప్రతినిధులు తీసుకోవాలని రైతుల కష్టాలను విస్మరించే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని అన్నారు. ప్రభుత్వ కేవలం రైతు బాంధవ ప్రభుత్వం అని చెప్పుకోవడమే కానీ రైతు పక్షాన ఏ మాత్రం నిలువలేదని హెచ్చరించారు. ఈ ఏడాది వరసగా మూడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించటంతో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలిందని, పడిపోయిన పంటలు తీసుకోడానికి కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు రైతులకు ఉన్నాయని అందుములంగానే ఎకరాకు 35 వేల రూపాయలు నష్ట పరిహారం అవసరమని తక్షణ సాయం కింద 10 వేల ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జమాల్ బాష, కోటి, నరేంద్ర, ఆంజనేయులు వెంకటసుబ్బయ్య, రామచంద్రుడు, ఆచారి, సుబ్బయ్య, రాజారామ్, లోకేష్, రాజశేఖర్, సలీమ్, శుభాష్, వంశీ పాల్గొన్నారు.

## మడ అడవులపై జనసేన విశ్లేషణ, పోరాటం

( మొదటి పేజీ తరువాయి )

లాక్ డౌన్ నిబంధనలు దేశమంతా అమలులో ఉన్న సమయంలోనే చేయటంతో, స్థానికంగా ఉన్న దుమ్మల పేట, పర్లోపేట గ్రామాలకు చెందిన పల్లేకారులు రోడ్డు పైకి వచ్చి అధికారుల ప్రవర్తనను లాక్ డౌన్ నిభంధనలను కూడా ఉల్లంఘన చేసి నిరసించటం జరిగింది. ఈ విషయాన్ని జనసేనపార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ బోలిశెట్టి సత్యనారాయణ గారి దృష్టికి స్థానిక పల్లేకారులు తీసుకురావటంతో ఆయన సదరు మడ అడవులు కోరంగి వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో ఉన్న భూములుగా గుర్తించి, దీని పైన ప్రధాన మంత్రి, కేంద్ర అటవీశాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పర్యావరణ సంస్థల దృష్టిలో పెట్టినప్పటికి, మడ అడవుల నరికివేత కోనసాగుతూ ఉండటం విశేషం. సి.అర్.జెడ్. నిబంధనలు, 2011 మరియు 2019; పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986; అటవీ పరిరక్షణ చట్టం, 1980; వన్య ప్రాణుల పరిరక్షణ చట్టం, 1972 జాతీయ జీవ వైవిధ్య చట్టం,2002 మరియు రాజ్యాంగ అధికరణాలు.48-A, 51-A(g) ఉల్లంఘనలు కింద జాతీయ హరిత ట్రిబ్యునల్, చెన్నై లో O.A.No.65/2020ని ది.16-04-2020న దాఖలు చేయటం జరిగింది. దీని పైన కేంద్ర, రాష్ట్ర అటవీ శాఖలను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టరు లను ప్రతివాదులగా చేర్చటం జరిగింది. దీని పైన జాతీయ హరిత ట్రిబ్యునల్ లో 30-04-2020న వాదనలు జరిగినవి. జాతీయ హరిత ట్రిబ్యునల్ స్పందించి ఉత్తర్వులు మద్యంతరంగా జారీ చేయటం జరిగింది. ఐదుగురు సభ్యులతో కూడిన పరిశీలన బృందాన్ని నియమించటం జరిగింది. దీనిని చెన్నైకి చెందిన కేంద్ర అటవీ మరియు పర్యావరణ శాఖకు చెందిన ప్రాంతీయ కార్యాలయం సీనియర్ అధికారి నేతృత్వం వహించారు. దీనిలో రాష్ట్ర కోస్తా తీర ప్రాంతం అథారిటీ సీనియర్ అధికారి, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు మరియు కాకినాడ జిల్లా అటవీ అధికారి సభ్యులుగా ఉంటారు. సదరు పైన తెలిపిన కమిటీ ఆరు నెలల వరకు కేంద్ర అటవీ శాఖ అధ్వర్యంలో ఉన్న కాకినాడ మడ అడవుల సాటిలైట్ చిత్రాల అథారంగా సదరు ప్రాంతాన్ని పరిశీలన చేయాలి. దీనికి చెన్నై ప్రాంతీయ కార్యాలయం సహకారం అందించాలి. తదుపరి విచారణను ది.18-08-2020కి వాయిదా వేయటం జరిగింది. దానిని 10-12-2020 న కాకినాడ దుమ్మలపేట నందు జాతీయ హరిత ట్రిబ్యునల్ వారు పూర్తి స్థాయిలో పరిశీలన చేసి వాటి వివరాలను స్థానికంగా ప్రథమ మేయర్ అయినటువంటి శ్రీమతి పోలసపల్లి సరోజ గారిని అడిగితెలుసుకున్నారు.మడ అడవులు కాకినాడకు ప్రకృతి వైపరీత్యములు రాకుండా కాపాడుతూ ఉన్నాయి. అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఉన్నాయి. వీటిలో పెరిగిన చేప సాల్ట్ క్రిక్స్ ద్వారా సముద్రంలో ప్రవేశించిన తర్వాత సాంప్రదాయ మత్స్య సంపదగా మారిన తర్వాత మత్స్యకారులు నావాలు ద్వారా సముద్రంలోకి వెళ్లి చేపల వేట చేసుకుని జీవనం సాగిస్తు ఉంటారు. తుఫాన్లను సునామీలు తదితర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఈ సాల్ట్ క్రిక్స్ నందు మత్స్యకారులు అయిన వారి జీవనోపాధికి సంబంధించి భద్ర పరుచుకునేందుకు ఈ కాల్వలను ఉపయోగించుకుంటున్నారు. తెలియజేసినటువంటి ఉపయోగాలు కాకుండా మరెన్నో ప్రకృతి సిద్ధమైనటువంటి ఈ వైపరీత్యాల నుండి ఈ మడ అడుగులు సాల్ట్ క్రిక్స్ కాకినాడ పరిసర ప్రాంతాలన్నింటినీ పర్యవేక్షిస్తున్నాయి. ఉదాహరణ గతంలో 1996లో మరియు 1999 సంవత్సరాలలో సంబంధించినటువంటి భయంకరమైన తుఫానుల నుండి అలాగే 2005 సమయంలో వచ్చినటువంటి సునామి తాకిడి నుండి కాకినాడను, కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడినటువంటి సందర్భం ఉంది. ఈ కాకినాడ నగర తీరానికి అతి సమీపంలో అనగా పోస్ట్ ఆఫీస్ వెనకాల గతంలో ఉన్నటువంటి ఇ వందల ఎకరాల ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పాటు కాబడినటువంటి ఈ మడ అడవులను మరియు సాల్ట్ క్రీక్ పాండులను ప్రభుత్వం ఇల్ల పట్టాల పేరిట ఈ మడ నరికి మట్టితో పూడ్చి వేసేందుకు సిద్ధమయ్యారు. ఆ దిశగా పనులు చేపట్టారు అదే గాని జరిగితే రేపు రాబోయే రోజుల్లో కాకినాడ నగరాన్ని జాతీయ ప్రపంచ శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదానికి ఇక్కడ అధికారులు శ్రీకారం చుడుతున్నట్లే అంతేకాకుండా కాకినాడ ప్రాంత సమీపంలో ఉన్న సుమారు 18 మత్స్యకార గ్రామాలకు సంబంధించినటువంటి సుమారుగా 90 వేల మంది కుటుంబాలు పూర్తిస్థాయిలో జీవనోపాధి కోల్పోవడం, పూర్తిస్థాయిలో మత్స్య సంపద నాశనం అయింది. మత్స్యకారుల మనుగడ లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే జీవన విధానానికి పర్యావరణానికి సంబంధించి అతి ప్రమాదకరమైన పరిణామాలు ఏర్పడే పరిస్థితి కాకినాడ ప్రజలకు వస్తుంది. కావున తమరు కాకినాడ నగరాన్ని సముద్ర గర్భంలోకి కలిసిపోకుండా జీవన వైవిధ్యాన్ని కాపాడే విధంగా మత్స్యకారుల జీవనోపాధి నాశనం కాకుండా కాకినాడ రాష్ట్రాన్ని మరియు దేశాన్ని కాపాడుతున్న ఇటువంటి ఈ చెట్లను నరికి వేయకుండా ప్రకృతి వైపరీత్యాలను సంభవించకుండా ఈ చెట్లను రక్షించవలసిందిగా ఆమె కోరారు. శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు అందించిన ప్రోద్బలంతో వాటి గురించి ఇంకా క్లుప్తంగా అవసరమైన విషయాన్ని అంతా వారికి అందజేసారు. వారు వాటిని తీసుకుని సానుకూలంగా పరిష్కార దిశగా ముందుకు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

## గాజులదిన్నే ప్రాజెక్ట్ నీటి లీకేజీపై చర్యలు చేపట్టాలి : ఎమ్మిగనూర్ ఇంచార్జ్ రేఖగౌడ్



ఎమ్మిగనూర్ ( జనస్వరం ) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం గాజులదిన్నే ప్రాజెక్టు గేట్లలో గత వారం రోజులుగా నెలకొన్న నీటి లికేజీ నివారణకై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జనసేనపార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మించి దాదాపు 40 ఏళ్ళు అవుతున్న పాలకులు నేటి వరకు ఆధునీకికరణ పనులు చెయ్యక నిర్లక్ష్యం చెయ్యడంతోనే ఇలాంటి పరిస్థితులు వచ్చాయని పాలకులు చేస్తున్న నిర్లక్ష్యాలకు రైతులు భయపడుతూ పంటలు పండించుకొనే పరిస్థితి రావడం సిగ్గుచేటన్నారు. వేల ఎకరాలకు సాగునీరుఅందిస్తూవేసవిలోజిల్లాప్రజలదాహార్తిని తీర్చే గాజులదిన్నే జలాశయనికి ఇలాంటి పరిస్థితులు వచ్చేంత వరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గాజులదిన్నే ప్రాజెక్ట్ గేట్ల నుంచి వస్తున్న నీటి లీకేజీ గురించి చర్యలు చెప్పట్టి వేసవిలో రైతులు వేసుకునే పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల ప్రధాన కార్యదర్శి రామంజి నేయులు, సమన్వయకర్త ఖాసింవలి, కార్యదర్శులు, భాస్కర్, షఫీ, సుబాన్, పాల్గొన్నారు.

## విజయనగరంలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న గాజులరేగ “చిరంజీవి యువత”



విజయనగరం ( జనస్వరం ) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను గాజులరేగకు చెందిన జిల్లా చిరంజీవి యువత సభ్యులు ఓ ఇరవై మంది జిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చెల్లూరి ముత్యాల నాయుడు నేతృత్వంలో తీసుకున్నారు. వీరందరికీ జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) సభ్యత్వాలు చేయించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కోసం అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలోచించి, ఏ రాజకీయ పార్టీ చేయనివిధంగా క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పించారని, దీనితోపాటుగా పార్టీ సిద్ధాంతాలను,పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను నిబద్ధతతో ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం వస్తుందని అన్నారు. ఈ క్రియాశీలక సభ్యత్వాలకు స్పందన ప్రజల్లో చాలా బాగుందని, ఈసభ్యత్వాలను జనసైనికులు, ఝాన్సీ వీరమహిళలు, మెగాఫ్యామిలీ అభిమానులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనసేన నాయకుడు త్యాడ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయుంచుకోవలసిందిగా దీని వలన క్రియాశీలక కార్యకర్తలకు భీమా రూ.5,00,000 మరియు, ఎక్కడ ప్రమాదం చోటుచేసుకున్న రూ.50,000 రూపాయల భీమాను వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు. దేశంలోనే మొదటి సారిగా కార్యకర్తల సంక్షేమం కోసం ఆలోచించి చేసిన మొదటి కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో చిరంజీవియువత సభ్యులు బూడివాసు, బూడిప్రసాద్, లెంకనాగార్జున, శీరకుమార్, జడ్డు జనా, శివకుమార్, నడిపిల్లి ముత్యాల నాయుడు, R.నాగరాజు, Ch.స్వామి, వంశీ, లక్ష్మణ్, రామకృష్ణ గాడి రాజు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డిజీపీ గారికి జనసేన సూటి ప్రశ్న : నేమూరి శంకర్ గౌడ్



న్యూస్ ( జనస్వరం ) : ఈరోజు రైతు సంఘాల పేరిట నిర్వహించిన భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిపించిన కార్యక్రమాలు తీవ్ర ఆక్షేపనీయం. రైతాంగ సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలతో కూడిన బిల్లును ప్రవేశ పెడితే దానిని అర్ధం చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం బంద్ కు మద్దతు ఇవ్వడం సరి కాదు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత, రైతులు, ఆర్టీసీ కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు ప్రజల సమస్యలపై, తమ హక్కుల కోసం ధర్నాలు చేస్తే అమానుషంగా అడ్డుకుని, హౌస్ అరెస్టులు చేపించిన ప్రభుత్వం ఇప్పుడు ఏ రకంగా బంద్ కు మద్దతు ఇచ్చింది అని జనసేన తరపున ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాము. ప్రజలు ధర్నాలు చేస్తే అక్రమ అరెస్టులు, అణచివేతలు చేసిన పోలీసు వారు, ఈరోజు అధికార పార్టీ నాయకులకు అండగా నిలబడి, దగ్గరుండి మరీ బంద్ నిర్వహించేలా చేయడం చట్టాన్ని అవమాన పరిచేలా ఉంది. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గారు రోడ్లను బ్లాక్ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టడంపై ప్రశ్నించిన ప్రజలను తన అనుచరులతో దౌర్జన్యంగా కొట్టించడం దుర్మార్గపు చర్య. పోలీసులు అక్కడే ఉండి కూడా ఎమ్మెల్యే కి వత్తాసు పలకడం చట్టాన్ని అపహాస్యం చేసినట్లుగా ఉంది. సామాన్య ప్రజలకు ఒక న్యాయం, అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయమా? చట్టం ఒకరి చుట్టంలా పనిచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దీనిపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ గారు వివరణ ఇవ్వాలని మేము కోరుతున్నాము. లేని పక్షంలో ప్రజలకు పోలీసు వ్యవస్థపై ఉన్న గౌరవం పోయి, చట్టంపై తిరుగుబాటు చేసే రోజు వస్తుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలంగాణ జనసేన ఇంచార్జ్ శంకర్ గౌడ్ అన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### తుపాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు...

రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకున్న విపత్తులు... ముఖ్యంగా నివర్ తుపాన్ మూలంగా రైతాంగం అన్ని విధాలుగా నష్టపోయారు... అయినప్పటికీ వారికి తక్షణ సాయం, రైతులు కోరుతున్న పరిహారం ఇవ్వడంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కనబరుస్తోందని జనసేన - బీజేపీ పార్టీలు అభిప్రాయపడ్డాయి. ఇటీవల జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు నివర్ ప్రభావిత జిల్లాల్లో చేపట్టిన పర్యటనలో రైతుల వేదన వెల్లడైందని ఇరు పార్టీలు స్పష్టం చేశాయి.



హైదరాబాద్ లో ఇరు పార్టీల ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) శ్రీ వి.సతీష్ గారు, బీజేపీ ఏపీ కో ఇంచార్జ్ శ్రీ సునీల్ దేవధర్ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు రైతుల కోసం చేపట్టిన పర్యటన గురించి చర్చించారు.

నివర్ తుపాన్ వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు డిమాండ్, రైతుల పంట నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. రైతుల్లో ఏర్పడుతున్న నిరాశానిస్పృహలను దూరం చేయాల్సిన కర్తవ్యం, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందనన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ అసమర్థ విధానాలు, పాలన వైఫల్యాలతో రహదారుల నిర్వహణ, నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించడం అనేది సమావేశ అజెండాలో ఒక అంశంగా ఉంది. ఛిద్రమైపోయిన రోడ్ల వల్ల సామాన్యుల రోజువారీ జీవితాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని... అత్యవసర వైద్య సేవలకు గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్ళడం కూడా దుర్లభంగా మారిందని ఇరు పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు. రహదారుల దుస్థితిపై బీజేపీ చేపట్టిన ఆందోళనలను ఈ సందర్భంగా వివరించారు. ఏలూరు నగరంలో అంతుపట్టని అనారోగ్య సమస్యలతో ప్రజలు పడుతున్న ఆందోళనపై సమావేశంలో నాయకులు విచారం వ్యక్తం చేశారు. సమస్య తీవ్రత దృష్ట్యా ఏలూరుకు ప్రత్యేక కేంద్ర బృందాలను పంపించి పరిస్థితిని అధ్యయనం చేయించి విచారణ చేయించాలని గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకొచ్చిన జనరల్ కేటగిరీకి చెందిన ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్లను రాష్ట్రంలో అమలుపరచడం లేదని, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల ఎంతోమంది పేద యువతీయువకులు అవకాశాలు కోల్పోతున్నారని బిజెపీ, జనసేన నాయకులు అభిప్రాయపడ్డారు. కేంద్రం ఎంతో విశాల దృక్పథంతో తీసుకువచ్చిన ఈ రాజ్యాంగ సవరణ అమలుపరిచేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు. పథకాలను అమలు చేయడంలోను, ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే కార్యక్రమాల అమలులో శ్రీ జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఇరు పార్టీల నాయకులు అభిప్రాయపడ్డారు. ఫలితంగా ఉపాధి అవకాశాలు క్షీణించాయని, ముఖ్యంగా రాయలసీమలోని యువత నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం అయింది. రాయలసీమలో వ్యవసాయం దెబ్బ తినడంతో పాటు, ఉపాధి అవకాశాలు లేక పోవడంతో యువత ఇబ్బంది పడుతున్నారని గుర్తించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులను విశ్లేషించుకొని రానున్న తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికతోపాటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కోసం మార్గదర్శకాలను రూపొందించుకోవాలని బీజేపీ, జనసేన పార్టీ నాయకులు నిర్ణయించారు.

### ఏలూరు అస్వస్థతపై సర్కారు ఉదాసీనత

అంతుచిక్కని వ్యాధితో ఆస్పత్రుల పాలవుతున్న రోగుల సంఖ్య ఏలూరులో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు 600 మందికిపైగా ఆస్పత్రి పాలవగా సుమారు 470 మంది డిశ్చార్జ్ అయినట్లు ప్రభుత్వ ఆస్పత్రి వర్గాలు, అధికారులు చెబుతున్న వివరాల ద్వారా వెల్లడవుతోంది. ప్రజలు ఆందోళనతోనే కాలం గడుపుతున్నారు. ఏలూరులోని కొన్ని ప్రాంతాలవాసులు వేరే ఊళ్లకు వెళ్లిపోతున్నారంటే అక్కడి పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు.

డాక్టర్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్ గారి నేతృత్వంలో డాక్టర్ శ్రీ బొడ్డేపల్లి రఘు గారు, డాక్టర్ శ్రీ ఎమ్.వెంకటరమణ గారు నేను చెప్పిన వెంటనే మంగళవారం నాడు ఏలూరు వెళ్లి అక్కడ వివిధ ప్రాంతాలలో పర్యటించి నాకు నివేదికను అందజేశారు. వారు పేర్కొన్న వివరాలను పరిశీలిస్తే చిన్న చిన్న వసతులను సైతం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంటోందో అర్థంకావడం లేదు. ముఖ్యంగా చిన్న పిల్లలకు ఐ.సి.యు లేకపోవడం, ఈ అంతుచిక్కని వ్యాధి రోగులకు ప్రత్యేక ఐసోలేషన్ వార్డు ఏర్పాటు చేయకుండా సాధారణ రోగుల వార్డుల్లోనే చికిత్సలు అందించడం, ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఉన్న 500 పడకల ఆస్పత్రిలో న్యూరోఫిజీషియన్ లేకపోవడం వంటి విషయాలు చాలా బాధ కలిగిస్తున్నాయి.

బాధితులు ఫిట్స్ కు గురవుతున్నారంటే చికిత్స అందించవలసింది న్యూరోఫిజీషియన్ అయినప్పుడు కనీసం పక్కనున్న విజయవాడ నుంచి అయినా న్యూరోఫిజిషియన్లను ఏర్పాటు చేయవచ్చు కదా? ఈ వ్యాధికి కలుషిత నీరు కూడా ఒక కారణంగా భావిస్తున్న తరుణంలో బాధిత ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా మంచినీరును ఎందుకు సరఫరా చేయడం లేదు? ఇటువంటి ప్రశ్నలకు శ్రీ జగన్ రెడ్డి గారి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పరిస్థితులను చక్కదిద్దాలి. ముఖ్యమంత్రి వచ్చి వెళ్లిన తరువాత కూడా ఇక్కడ ఎటువంటి అదనపు సదుపాయాలు ఏర్పాటు కాకపోవడం గమనించ తగ్గ విషయం. ఏలూరులో సాధారణ పరిస్థితులు నెలకొనే విధంగా తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ఏర్పాట్లు చేయాలి అని పవన్ కళ్యాణ్ గారు కోరారు.



**వ్యాధి లక్షణాలు :**

* వ్యాధి బారిన పడిన బాధితుల్లో ఒక్కసారి మాత్రమే మూర్ఛ వస్తుంది. రిపీట్ కావడం లేదు. కొంతమందిలో మతిమరపు, వాంతులు, విరోచనాలు కనిపిస్తున్నాయి. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కూడా 80 శాతం మందిలో నీరసం, తలనొప్పి, వెన్నునొప్పి వంటి లక్షణాలు ఉన్నాయి. * ప్రత్యేకించి ఫలానా వయసువారికి మాత్రమే అస్వస్థత వస్తుందనేది లేదు. అన్ని వయసుల వారు అస్వస్థతకు గురవుతున్నారు. * వ్యాధి తీవ్రత తక్కువగానే ఉంది. వ్యాధి బారిన పడినవారు ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతున్నారు. అయితే సంతోషించదగ్గ విషయం ఏంటంటే ఒకరి నుంచి ఒకరికి ఇది వ్యాపించడం లేదు. * ఏలూరు మున్సిపల్ వాటర్ పంపిణీ లేని ప్రాంతాలైన దెందులూరు, నారాయణపురం, కొవ్వలి, కృష్ణా జిల్లాలోని నూజివీడు, కైకలూరులో కూడా ఫిట్స్ కేసులు నమోదవ్వడం ఆందోళనకు గురిచేస్తోంది. * వ్యాధిబారిన పడ్డ వారిలో సీటీ స్కాన్, రక్త నమూనాలు పరీక్షించగా అవి సాధారణంగానే ఉన్నాయి. తాగునీటి శాంపిల్లు పరీక్షించగా అందులో పరిమితికి మించి లెడ్, నికెల్ వంటి లోహాలు లేవని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. అలాగే వెన్నెముక నుంచి తీసిన నమూనాల ద్వారా చేసిన కల్చర్ పరీక్షల్లో వైరస్, బ్యాక్టీరియా ఆనవాళ్లు బయటపడలేదు.

**అనుమానాలు :**

* వాయు కాలుష్యం వల్ల వ్యాధి విస్తరించలేదు. నీటి కాలుష్యం లేదా ఆహార కాలుష్యం వల్ల వ్యాధి ప్రబలి ఉండాలి. గాలి కాలుష్యం వల్ల వ్యాధి ప్రబలితే ఇప్పటికే చాలా ఎక్కువ మందిలో వ్యాధి లక్షణాలు కనిపించి ఉండాలి. * ఏలూరులో ఆక్వాకల్చర్ ఎక్కువ. వాటి వ్యర్థాలు ఏమైనా తాగునీటిలో కలవడం వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. బాధిత ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా చేపలను ఆహారంగా తీసుకుంటారు. ఫిష్ పాండ్స్ లో వాడిన కెమికల్స్ వల్ల కూడా అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. * కూరగాయలపై చల్లిన రసాయనాల వల్ల కూడా వ్యాధి రావొచ్చు కనుక వెంటనే కూరగాయల నమూనాలను నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ కు పంపించి పరీక్షించాలి. అలాగే రసాయన విశ్లేషణ కోసం ఐఐసీటీకి నమూనాలు పంపించాలి.

## జనసైనిక్ పంచ్

మెంటే సౌజన్య ( జనసేన వీర మహిళ )

» తెలంగాణలో మొదలైన ఉచిత "మంచి" నీటి పథకం. ఆంధ్రాలో ఎప్పుడు మొదలవుతుందో ఉచిత "పరిశుద్ధ" నీటి పథకం.

» దళారీ వ్యవస్థ లేకుండా రైతు నుంచి వినియోగదారులకి పంట చేరటం ఇంచుమించు అసాధ్యం. ఎందుకంటే రైతు మాటలు అమ్మలేడు. దళారీ వ్యవస్థను రూపుమాపలేం, కట్టడి చేయవచ్చు.

ఏలూరులో నీటి కాలుష్యం చాలా ఏళ్లుగా ఉంది. మంచినీటి పైపులైన్లల్లో డ్రైనేజీ వాటర్ కలిసిపోతుంటాయి. అలా జరగడం వల్ల కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. అలాగే మున్సిపల్ వాటర్ ను సరిగా క్లోరినేషన్ చేయకపోవడం, క్వాలిటీ బ్లీచింగ్ పౌడర్ వాడకపోవడం కూడా ఒక కారణం కావచ్చు.

**ప్రభుత్వానికి సలహాలు, సూచనలు :**

* న్యూరోఫిజీషియన్ ఉండాల్సిన స్థానంలో న్యూరోసర్జన్ ను పెట్టారు. (ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు బాధితులను పరామర్శించడంలో చూపించిన ఇంట్రస్టు రోగుల ఆరోగ్యంపై చూపించలేదు. మెదడుకు సంబంధించిన వ్యాధి అని తెలిసినప్పుడు కనీసం ఐదారుగురినైనా న్యూర్యాలజిస్టులను ఏలూరుప్రభుత్వ ఆస్పత్రికి తరలించి బాధితులకు వైద్యం చేయించాల్సింది. ఆస్పత్రిలో కనీసం ఒక్క న్యూరోఫిజీషియన్ కూడా లేరు. ఆస్పత్రిలో ఉన్న ఎంబీబీఎస్ డాక్టర్లు వారి నాలెడ్జ్ మేరకు ట్రీట్మెంట్ చేస్తున్నారు తప్పితే... ప్రజలకు మాత్రం స్పెషలిస్టుల ట్రీట్మెంట్ అందడం లేదు. పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు 800 కిలోమీటర్ల నుంచి జనసేన వైద్య బృందం ఏలూరు వచ్చింది. పక్కనే ఉన్న విజయవాడ నుంచి నలుగురు న్యూరాలజిస్టులను మాత్రం ప్రభుత్వం తరలించ లేకపోవడం సిగ్గుచేటు. ఇది కచ్చితంగా క్రిమినల్ నెగ్లిజన్సు కిందకే వస్తుంది.* హెల్త్ మినిస్టర్ ఇలాకా అయిన ఏలూరు ఆస్పత్రిలో పిల్లలకు ఐసీయూ లేదు. వ్యాధికి గురవుతున్న వారిలో ఎక్కువ మంది పిల్లలే ఉన్నారు. ఐసీయూ లేకపోవడంతో జనరల్ వార్డుల్లోనే ట్రీట్మెంట్ చేస్తున్నారు. పెద్దవారికి ఐసీయూ ఉన్నా బెడ్లు ఖాళీ లేకపోవడంతో ఐసీయూలో ట్రీట్మెంట్ చేయాల్సిన రోగులను కూడా జనరల్ వార్డుల్లోనే వదిలేస్తున్నారు. * బాధిత ప్రాంతాల్లో ఎక్స్ పెయిర్ అయిన మందులు పంపిణీ చేస్తున్నారు, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బ్లీచింగ్ చల్లలేదు. *తాగు నీటి వల్లే సమస్య వచ్చిందని అనుమానాలు ఉన్నప్పుడు బాధిత ప్రాంతాల్లోగానీ, ఆస్పత్రిలో గానీ బయట నుంచి వాటర్ ట్యాంకుల్లో వాటర్ తీసుకొచ్చి సరఫరా చేయాలి కానీ ప్రభుత్వం ఆ దిశగా జాగ్రత్తలు తీసుకోలేదు. * అంతుబట్టని ఈ వ్యాధి మూలంగా ప్రాణాపాయ స్థితి కనిపించడం లేదు. అయితే ఒకరు చనిపోయారు అనే సమాచారం ఉన్నందున... సదరు మృతునికి సంబంధించిన హెల్త్ రిపోర్ట్స్ ను సమగ్రం విశ్లేషించడం అవసరం.

## ఏలూరు ఘటనలాంటివి మన జగ్గయ్యపేటలో జరగకుండా కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలి : ఈమని కిషోర్




జగ్గయ్యపేట ( జనస్వరం ) : ఏలూరులో గత రోజులుగా వందలాది మంది ప్రజలు వాంతులు, విరోచనలు, ఆయాసం, అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవడం, మూర్ఛపోవటం లాంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులకు రావటం తీవ్ర ఆందోళనకు కలిగించిన విషయం విదితమే. ఏలూరులో వాయు జల కాలుష్యాలు పరిమితికి మించి ఉన్నాయని గతంలో అనేక సర్వేలలో వెల్లడైంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుందని, అదే విధంగా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో, ముఖ్యంగా జగ్గయ్యపేట మండలంలో అనేక రకాల ఫ్యాక్టరీ ల వలన ఇప్పటికే వాయు, జల కాలుష్యం విపరీతంగా పెరిగిపోయాయి అని, తక్షణమై వాటిపై చర్యలు తీసుకోవాలని జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్ ఒక పత్రిక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల స్థానిక ధర్మవరపాడు తండా సమీపములో గల రాంకో సిమెంట్స్ నుంచి వచ్చే దుమ్ము, పొగ వలన ఆ ఫ్యాక్టరీ సమీపంలో గల గ్రామాల ప్రజలు చర్మ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధ పడుతున్నారని పలు సర్వేలలో కూడా వెల్లడించారు. అదే విధంగా షేరమొహ్మద్ పేట సమీపంలో గల గ్రీన్ టెక్ కెమికల్ ఫ్యాక్టరీ వలన ఇప్పటికే అనేక రకాల వ్యాధులు ప్రభల్లాయి అని, ఫ్యాక్టరీ నుంచి వెలువడిన వ్యర్థాలు వలన పైప్ లైన్లో నీరు, బోరింగ్ నీరు కలుషితమైపోయాయి అని ఆయన తెలిపారు. ఆటో నగర్ సమీపంలో గల కెమికల్ ఫ్యాక్టరీల వలన మూగ జీవులు కూడా బలైపోయాయని మరి జనవాసాలు తిరిగే మధ్యన ఇలాంటి ఫ్యాక్టరీ ల వలన ఇన్ని ఇబ్బందులు ఉన్నందున మన జగ్గయ్యపేట ని కాలుష్య కోరాల నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిది, కావున రాజకీయా నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికార యంత్రాంగం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని దానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఎప్పుడూ కూడా ముందు ఉంటుందని, కాలుష్యం గురించి ఒక నివేదిక తయారుచేసి మా అధ్యక్షుల వారు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తాము అని ఆయన తెలిపారు.

## వెంకటగిరి, గూడూరు రహదారి గురించి కలెక్టర్ గారికి వినతి ఇచ్చిన జనసేన నాయకులు గునుకుల కిషోర్



నెల్లూరు ( జనస్వరం ) : నివార్ తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు పర్యటించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి స్థానికులు వెంకటగిరి నుండి గూడూరు రహదారి అధ్వానంగా ఉండటం గురించి స్థానికులు వివరించగా, నెల్లూరు పార్లమెంటరీ ఇన్చార్జ్ మనుక్రాంత్ గారిని స్థానిక నాయకులతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసినదిగా తెలిపారు. ఈ రోడ్డంతా గుంతల మయం అద్వానంగా మారింది.. ఒక సంవత్సర కాలంగా దాదాపు 5 మంది మృత్యువాత పడ్డారని... జనసేన నాయకులు గునుకుల కిషోర్ మరియు గూడూరు జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్ కలెక్టర్ గారికి పరిస్థితిని ఫోటోలతో సహా వివరించడం జరిగింది. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని వీలైనంత తొందరగా సిమెంటు రోడ్డు వేయిస్తున్నామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన 4 ఇళ్లు కాలి బూడిదయిపోవటంతో సహాయం చేసిన టెక్కలి జనసైనికులు



టెక్కలి ( జనస్వరం ) : స్థానిక టెక్కలి టౌన్ ఆది ఆంధ్ర వీధిలో ఈ రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన 4 ఇళ్లు కాలి బూడిద అయిపోవటంతో సంఘటన స్థలాన్ని జనసేన పార్టీ నాయకులు కూరాకుల యాదవ్, అట్టాడ శ్రీధర్ లు సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సంఘటన పై వారు వెంటనే స్పందిస్తూ జనసేన పార్టీ తరుపున తక్షణ సహాయం కింద బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు చీరలు, దుప్పట్లును బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని ఈ నాలుగు కుటుంబాలను ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాయి సునీల్, హనుమంతు దిలీప్, పాసుపురెడ్డి సోమేశ్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు జనసేన నాయకులు చేస్తున్న కార్యక్రమాలను చూసి అభినందిస్తున్నారు.

## అనాధ శవానికి దహన క్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్న గుడివాడ జనసైనికులు మాచర్ల రామకృష్ణ



గుడివాడ ( జనస్వరం ) : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ ఓవర్‌బ్రిడ్జిదగ్గర ఒక వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ ఉన్న ప్రజలు గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ Rk గారికి తెలియజేయగా వెంటనే స్పందించిన ఆర్కే గారు.. ఆ వృద్ధుడు పేరు బుక్కురి నాగేశ్వరరావు, వయసు 63 సంవత్సరాలు మరియు చిరునామా తెల్సుకుని కుటుంబ సభ్యులకు తెలియజేసి వారితో దహన సంస్కారాలు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్కే మాట్లాడుతూ మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఈ వయసులో జాగ్రత్తగా చూసుకోవాలని ఇలాంటి పరిస్థితి ఏ తల్లిదండ్రులకు రాకూడదని ఆ భగవంతుని కోరడం జరిగింది.. అలాగే మానవత్వంతో సమాజానికి మంచి చేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు. స్థానికులు మానవత్వంతో జనసైనికులు చేసిన పనికి అభినందిస్తున్నారు.

## విజయనగరంలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న గాజులరేగ "చిరంజీవి యువత"



విజయనగరం ( జనస్వరం ) : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను గాజులరేగకు చెందిన జిల్లా చిరంజీవి యువత సభ్యులు ఓ ఇరవై మంది జిల్లా చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చెల్లూరి ముత్యాల నాయుడు నేతృత్వంలో తీసుకున్నారు. వీరందరికీ జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) సభ్యత్వాలు చేయించారు. ఈసందర్భంగా బాలు మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కోసం అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలోచించి, ఏ రాజకీయ పార్టీ చేయనివిధంగా క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పించారని, దీనితోపాటుగా పార్టీ సిద్ధాంతాలను, పవన్‌కళ్యాణ్ గారి ఆశయాలను నిబద్ధతతో ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం వస్తుందని అన్నారు. ఈ క్రియాశీలక సభ్యత్వాలకు స్పందన ప్రజల్లో చాలా బాగుందని, ఈసభ్యత్వాలను జనసైనికులు, ఝాన్సీ వీరమహిళలు, మెగాఫ్యామిలీ అభిమానులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత సభ్యులు జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు.


జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900
janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl